222068701

# ప్రబోధ 15

మంచివారి పొందు మహిలోన దొరుకదు
దుష్టులెందరైన దొరుకు చుండ్రు
కలికి రాళ్లు భువిని కలవు యెన్నైనను
విలువ కలుగు వజ్రమెతుక వలయు.

విద్యార్థులారా! విద్యాబోధకులారా! విద్యాభిమానులారా!

దీపమునకు ఒక విశిష్టమైన శక్తి కలదు. ఈ శక్తి ప్రపంచమునందు యే పదార్థమునకు కనరాదు. వెలుతురునందించి, చీకటి దూరము చేయునదే యీ విశిష్టమైన శక్తి. కనుకనే భారతీయులు ప్రాచీన కాలమునుండి యీ దీపమునకు ఒక విశిష్టమైన ప్రాధాన్యతను అందిస్తూ వచ్చారు. పుణ్యకార్యములకు, ఒక పవిత్రమైన ప్రయత్నమునకు మొట్టమొదట దీపారాధన జరుపుతూ వుంటారు. దీపమునకు నమస్కరిస్తూ వుంటారు. ఇంతేకాదు దీపము మానవత్వమునకు దివ్యత్వమును ప్రబోధించే వెలుగు బాటగా నిరూపిస్తూ వుంటారు. నిర్విరామ కృషితో, నిరంతర తాపత్రయములతో అంతులేని ఆశలతో, అర్థముకాని ఆవేదనలతో అప్రాప్య రూపమగు యీ దివ్యమైన దీపము వెలుతురులో తాను పొందటానికి ప్రయత్నిస్తుంటాడు. ఈ పవిత్రమైన తత్త్వమునకు యిది ఒక్కటియే కాదు ప్రమాణము. దీనికి మరొక అపూర్వమైన గుణముంటున్నది. ఇది యెక్కడ వెలిగించినప్పటికి ఊర్ధ్వగతికే వెడుతుందిగాని అధోగతికి పోదు. దీనినే ఊర్ధ్వమూలమ్ అన్నారు. ఇదే దైవమార్గమని, బ్రహ్మమార్గమని నిరూపిస్తూ వచ్చారు. అధోగతి పాపమార్గమనియు యీ చీకటిని బోధిస్తూ వచ్చారు. లోకములో యీ వెలుగు బాహ్యమైన చీకటిని మాత్రమే దూరము గావించును గాని అంతర్ చీకటిని దూరము గావించలేదు. ఎన్నో జన్మలనుండి మానవుని హృదయమునందు కరడుకట్టుకొన్నటువంటి అజ్ఞానమనే చీకటిని యీ వెలుగు దూరము గావించలేదు. రాగద్వేషములనే మాలిన్యములతో కూడిన యీ మనస్తత్వమును యిదియు మాత్రము నిర్మూలము గావించలేదు.

కుబేరుని అన్నగాగొన్నటువంటివాడు రావణుడు. మహా బలవంతుడైన కుంభకర్ణునికి తమ్మునిగా వుండినటువంటివాడు. ఇంద్రుని జయించిన ఇంద్రజిత్తనే కుమారుని కలిగినటువంటివాడు. ఒక తలకాదు పదితలలు ప్రత్యేకంగా వుండినటువంటివాడు. ఇరువది చేతులు. స్వర్గమును మరిపించే పట్టణము లంకాపట్టణము. ఇట్టి శక్తి సామర్థ్యములు వుండినప్పటికి యిన్ని భోగములు తాను అనుభవించుచున్నప్పటికిని, మనసుయందున్న అంధకారమనే దానిని తాను నిర్మూలించుకోలేక పోయాడు. చిత్తశుద్ధిలేని మానవుని యొక్క తత్త్వము ఎన్ని సౌఖ్యములు ఎన్ని విద్యలు, ఎన్ని పదవులు, ఎన్ని విధములైన అధికారము ఉండినప్పటికిని యీ చిత్తశుద్ధియే లేకుం

222068702

ఓన మానవుడు జ్ఞానతత్వాన్ని పొందలేడు. హనుమంతుడు లంకనంతయు కాల్చివేసి అర్ధరాత్రిసమయమునందు యీఅగ్నిజ్వాలలు లంకాపట్టణమునందంతటను పట్టపగలుగా కన్పించుచున్నప్పటికిని రావణుని యొక్క హృదయములో చీకటిగానే వుంటున్నది. కారణంయేమిటి? దుష్టచర్యలు, దుష్టగుణములు, దుష్టభావము ఆహృదయము నందు దాగివుండటంచేతనే తనయందు యేమాత్రం కూడను ప్రకాశం కన్పించలేదు. కనుకనే ప్రతిమానవుని యొక్క తత్వము పవిత్రమైనదిగను, నిర్మలమైనదిగను, నిస్వార్థమైనదిగను, పరిశుద్ధమైనదిగను నిరూపించుకోవాలి.

బాహ్యమైన జ్యోతికి నాల్గుపదార్థములు అత్యవసరము. ఒకటి ప్రమిద. రెండవదినూనె. మూడవది వత్తి. నాల్గవది అగ్గిపెట్టి. ఈ నాల్గింటిలో యేపదార్థము లేకపోయినప్పటికినీ జ్యోతి వెల్గించలేము. అదేవిధముగనే అంతర్జ్యోతిని వెల్గించుటకు కూడను నాల్గుపదార్థములు అత్యవసరము. దీనికి వైరాగ్యమే ప్రమిద. భక్తియే తైలము. చిత్తైకాగ్రతే దీనికి వత్తి. తత్వజ్ఞానమే అగ్గిపెట్టి. ఈ నాల్గింటిలో యేఒక్కపదార్థము లేకపోయిననూ, యే ఒక్క శక్తి కోల్పోయిననూ మనము ఆత్మజ్యోతిని వెలిగించలేము. అశాంతిలోని ప్రశాంతి, ప్రశాంతిలోని ప్రకాంతి, ప్రకాంతిలోని పరంజ్యోతి. పరంజ్యోతియే పరమాత్మస్వరూపము. కనుక యీపరమాత్మతత్వము యెక్కడున్నది అనగా అశాంతిలోనే వుంటున్నది. అజ్ఞానమునందే వుంటున్నది. ఈ అజ్ఞానము ప్రత్యేకమైన ఒకపదార్థము కానేరదు. జ్ఞానము యొక్క అభావమే. వెలుతురు యొక్క అభావమే చీకటి. రెండింటియందున్న యేకత్వాన్ని గుర్తించి వర్తించుటయే మానవుని యొక్క ప్రధాన కర్తవ్యము.

కాని అట్టి తెలివితేటలు కల్గిన మానవుడుగా వుండినప్పటికీ మనము దానిని సరియైన మార్గములో వినియోగించుకోలేకపోతున్నాము. ఎట్టి చదువులు యెరుగని జీవులన్నియు, పశుపక్ష్యాదులు కూడను తమ యొక్క నియమమును వుల్లంఘించక జీవిస్తూవస్తున్నాయి. కానితెలివికల్గిన మానవునికి యీతెలివి లేకపోతున్నది. మానవత్వములో పుట్టి దివ్యత్వాన్ని అనుభవిస్తూ దైవత్వాన్ని విస్మరిస్తూ మన యొక్క మానవత్వాన్ని వ్యర్థంగావించుకుంటున్నాము. జంతూనాం నరజన్మదుర్లభమ్. బ్రహ్మతత్వాన్ని పొందే అర్హత దానికి వున్నది. నిత్యానిత్య పరిశీలనా జ్ఞానము కల్గివుంటున్నది. మన యొక్క గతము, వర్తమానము, భవిష్యత్తు కూడను ఆలోచించగల జ్ఞానిగా వుంటున్నాడు. ఇన్నివిధములైన వుత్తమగుణములు వుండికూడను మానవుడు తనకంటె హీనమైన పశుపక్ష్యాదుల యొక్క గుణములకంటె హీనముగా ప్రవర్తిస్తున్నాడంటే యిది నిజమైన మానవత్వమా? పశుపక్ష్యాదులకైనా ఒకగమ్యము, ఒకకారణము, ఒకవిధమైన కర్తవ్యము కనిపిస్తున్నాయి. కానీ యీమానవత్వమునందు యేవిధమైన సీజను కాని రీజన్ కాని కనుపించటంలేదు. ఇలాంటి మానవత్వమును మనము యీనాడు తీర్చిదిద్ది ఆదర్శప్రాయమైన జీవతత్వాన్ని జగత్తుకు చాటాలి. మనది మానవజాతి. అందరూ దైవము బిడ్డలే. అందరూ అన్నదమ్ములతో సమానమే. ఈవిధమైన తత్వాన్ని మనము నిరంతరము స్మరిస్తూ వుండాలి. కనుకనే వైరాగ్యము మనకు యెప్పుడు ప్రాప్తిస్తుంది.

ఈ జగత్తులో యెటు చూచినా భయమే. ఎటు చూచినా ఒకవిధమైన కష్ట

222068703

ముతే. కానీ యీ భయము, యీ కష్టములు యేనాడు మనము తొలగించుకోటానికి ప్రయత్నించటం. ఈ బాధలు చూస్తాము అతివృష్టి, అనావృష్టి, యుద్ధములు, కల్లోలములు, కలహములు, యింక కులము, మతము వర్గము, యింతే కాదు ప్రాంతీయ దురభిమానములు కూడను మనలో చెలరేగుతూవస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిలో యేకత్వమనేది దివ్యత్వము యేరీతిగా మనము అనుభవించటానికి వీలవుతుంది. మనకు అభయత్వము ప్రాప్తించవలెనంటే వైరాగ్యమే నిజమైన అభయత్వము. అన్నింటి యందు భయము వైరాగ్యమునందు భయములేదు. ఆ వైరాగ్యాన్ని మనము పొందినప్పుడే నిజమైన ఆత్మజ్యోతిని వెల్గించ నధికారులము కాగలము. వైరాగ్యమనగా కేవలము సర్వము త్యజించి, అరణ్యమునకుపోయి కూర్చోటం కాదు.

భావమందు దుష్టభావము వీడుటే
త్యాగమగును అదియె యోగమగును
ఆస్తి ఆలి వీడి అడవి కేగుట కాదు.

వైరాగ్యమనగా మన హృదయమందు ప్రవేశించిన దుష్టబుద్ధులు మనము దూరము చేసుకోవాలి. ఇలాంటి పవిత్రమైన కర్మలో ప్రతి వ్యక్తి కూడను ప్రవేశించాలి.

భగవద్గీత మూడు రకములైన మార్గములు బోధిస్తూ వచ్చింది. మత్కర్మ. మత్కర్మ అనగా యేమిటి? నా యొక్క కర్మలాచరించాలని. ఇక్కడ కేవలము వ్యక్తిగతమైన కర్మలు కావు. కేవలము కృష్ణుడు నా కర్మలే నీవు ఆచరించమని బోధించటం. నేను అనేది విశ్వస్వరూపము. సర్వత్రా నిండిన తత్త్వము లోపల ఏకోహం బహుస్యాం. కనుక మనము దేశమునకు సేవ చేయాలి. సొసైటీలో మనము కర్మలాచరించాలి. వ్యక్తిత్వము, సమాజము, విశ్వము యీ మూడు కూడను త్రిమూర్త్యాత్మక స్వరూపము. అందులో యేకత్వమును మనము విస్మరించినప్పటికిని అన్నింటి యందు మనము అపజయమునే పొందగలము. వ్యక్తిత్వము యొక్క పవిత్రతే సమాజములో రూపొందింపజేస్తుంది. సమాజముయొక్క మంచితనమే దేశము వ్యాపింపచేస్తుంది. కనుకనే వ్యక్తిత్వములోపల పవిత్రాన్ని మనము పెంచుకోటానికి తగిన కృషి సల్పాలి.

ఈ పవిత్రమైన వైరాగ్యమునకు కొన్ని విధములైన నియమములు పాటించాలి. నశ్రేయో నియమం వినా. ఎలాంటి పరిస్థితులయందైనా నియమమును అనుసరిస్తూరావాలి. మితిమీరిన పనికాని, మితిమీరిన భావముకాని, మితిమీరిన ఆశలు గానీ మానవునియందు వుండరాదు. మనము గాలిని పీల్చుకుంటున్నాము. ఎంతగాలిని పీల్చుకుంటున్నామో అంత గాలినే మనము వదులుతున్నాము. ఇదే వైరాగ్యము. తీసుకున్నగాలిని విడువకుండిన మన ఊపిరితిత్తులు కొంతవరకు దెబ్బతింటాయి. మనము తీసుకున్న ఆహారాన్ని తిరిగి మనము విసర్జిస్తున్నాము. అదేవిధముగనే మనము సేకరించుకున్న శక్తిసామర్థ్యములు తిరిగి సమాజములో మనము వుపయోగపెట్టాలి. ధనము గానీ, బలము గానీ గుణము గానీ మనము ఆర్జించి దీనిని సమాజములో వుపయోగపెట్టి పదిమందికి సద్వినియోగము చేయటానికి తగిన కృషి చెయ్యాలి. ఇదే నిజమైన త్యాగము. ధనమివ్వనక్కరలేదు. అరణ్యమునకు

2220687O4

పోనక్కరలేదు. సర్వము త్యాగము చేయనక్కరలేదు. ఇచ్చినటువంటి వీ రెండు చేతులు. ఉన్నది ఒక్క కడుపు. ఒక్క కడుపు నింపుకోటానికి రెండు చేతులు చాలవా! రెండు చేతుల నిండుకు మనము పని చేస్తే ఒక్క కడుపు నిండదా? ఈనాడు మనము కడుపు నింపుకోలేకపోతున్నామంటే రెండు చేతుల నిండుకు సరైన కర్మలు ఆచరించటము లేదు. మన కర్తవ్యములు మనము నిర్వర్తించినప్పుడు మన యొక్క కర్మయోగక్షేమముగానే వుంటుంది. కనుక ప్రతి మానవుడు కూడను తన యొక్క ఆత్మ జ్యోతిని, అంతర్జ్యోతిని వెలిగించుకొనుటకై ప్రయత్నించాలి.

ఇది యెక్కడ మనము వెలిగించాలి. ఎక్కడ చీకటియో అక్కడే వెలిగించాలి. మనకు చీకటి యెక్కడ కనిపిస్తున్నది. క్షణక్షణము కూడను మనము సందేహాస్పదములతో నిండి వున్నాము. జగత్తునందు సందేహము. కుటుంబములో సందేహము. ఏ పని ప్రారంభించినా సందేహము. ఇది క్రమక్రమేణా దైవము వరకును ప్రాకుతూ వచ్చింది. ఈ సందేహము వుండినంత వరకు మనకు స్వాతంత్ర్యము అనేది లభించదు. విద్యార్థులారా! మీరు ప్రధానమైన శక్తి సామర్థ్యములు సాధించాలి. మీరు Masters గాని Peons కాదు. మీరు యింద్రియములను slaves గా వుపయోగించుకోవాలి. ఈ యింద్రియములంతా మీ స్వాధీనములో వుండాలి కాని యింద్రియముల స్వాధీనములో నీవు కారాదు. ఇంద్రియముల స్వాధీనమే నీవు అయినప్పుడు నీవు slave అవుతావు యింద్రియము Master అవుతుంది. కనుక మీరు Masters గా తయారు కావాలి. ఈ విధమైన తత్వాన్ని మనము పొందాలనుకున్నప్పుడు మొట్టమొదట మనయందున్న అజ్ఞానమనే చీకటిని దూరము చేసుకోవాలి. ఒకానొక సమయములో ఒక గోపిక ఆశించింది. కృష్ణా నీవు చేసే చిలిపి చేష్టలను గురించి గోపికలందరు యశోదమ్మ దగ్గర కొంత ఆపోర్టు చేస్తున్నారు. యశోద నిన్ను పట్టి శిక్షించటానికి అనేక విధముల ప్రయత్నములు చేస్తుంది. ఎక్కడో దాగుకుంటానికి నీవు కూడను పారిపోతుంటావు. నీవు నల్లటివాడవు. నీవు నల్లటి స్థానమునందు చేరినప్పుడే నీ రూపము యశోదకు కన్పించదు. కాని యశోదయిల్లు యెక్కడ చూచినను తెల్లగనే వుంటున్నది. కనుకనే నిన్ను అతి త్వరగా కనిపెట్టి పట్టి శిక్షిస్తున్నది. నీకు ప్రత్యేకమైన స్థానము చూపిస్తాను అందులో నీవు దాగుకో అనింది. ఏది ఆ ప్రత్యేకమైనటువంటి స్థానము. నా హృదయము చాలా అంధకారమైన అజ్ఞానముతో నిండినది. అది చీకటిగా వుండేటువంటిది. నీవు అందులో ప్రవేశిస్తే ఆ చీకటి దూరమవుతుంది. యీ దెబ్బలు నీవు తప్పించుకోగలవు. యీ రెండింటియందు సరైన పని నెరవేరుతుంది. నీకు శిక్ష తప్పుతుంది. నాకు ప్రకాశము హెచ్చుతుంది. నీవు యెక్కడ వుంటావో అక్కడే ప్రకాశము. నీవున్న చోట చీకటి వుండటానికి వీలులేదు. నా హృదయములో నీవు లేవు కనుకనే చీకటి ఆవరించి వుంటుండాది. కనుక కృష్ణా నా హృదయములో ప్రతిష్ఠకమ్మని కోరింది.

కనుకనే ప్రతి మానవుని యందు భగవంతుడు హృదయస్థాయి అన్నారు. పొద్దుట చెప్పినట్లుగా హృదయస్థాయి అనగా ప్రేమయందే ప్రతిష్ఠ అయి వుంటాడు భగవంతుడు. మనము యెన్నివిధములైన సమాజ సేవలు చేసినప్పటికిని, ఎన్ని విధములైన పదవులు యేలినప్పటికిని

ఎలాంటివృత్తిమయైన స్థానములు పొందినప్పటికిని, మనసు యందు మాత్రము మాలిన్యము వుండిన మనము దేనిని కూడను అనుభవించలేము. ఆనందాన్ని పొందలేము. కనుక మనసుయొక్క మాలిన్యాన్ని దూరము చేసుకోవాలి. ఇలాంటి దూరము చేసుకునే సాధనలే భక్తి మార్గములు. ఇలాంటి భక్తి మార్గమునందు కొన్నివిధములైన నియమములు మనము పూనాలి. భక్తి అనగా యేమిటి? కేవలము జపము చేయటమా, భజన చేయటమా, ధ్యానము చేయటమా లేక పూజలు చేయటమా? ఈ భజనలయందు కూడను మన మనసు నిలవటం లేదు. కారణం యేమిటి? మన మనస్సు రాగమునందు, తాళమునందు పాటయందు మాత్రమే లగ్నమవుతున్నది. దైవము వైపున యిది మరల్చటం లేదు. మనసును దైవము వైపు మరల్చి యీ రాగతాళములు త్యజించినామంటే యీ భావము చాలా మధురముగా వుంటుంది. కానీ మన యేకాగ్రత అంతయు తాళముపైన రాగముపైన, పాటపైన పోతుండాది. ఇది భక్తి కాసేరదు అన్నారు.

ప్రేమ తత్వముతో పవిత్రమైన భావముతో, నిస్వార్థమైన తలంపులతో దైవత్వాన్ని చింతించటమే సరియైనటువంటి భక్తి. ఏది చేసినా, యేది చూచినా, యేది చెప్పినా అంతా దైవభావముతోనే వుండాలి. కారణమేమనగా సర్వత్రా దైవమే. సర్వమూ దైవమే. అలాంటి యేకాత్మ భావమును మనము అభివృద్ధి పరచుకోవాలి. ఈనాడు యే సాధన చేస్తున్నప్పటికి దైవముకోసము సాధన చేస్తున్నామని భావిస్తున్నాము. చాలా పొరపాటు. దైవముకోసము మనము యేమీ చేయనక్కరలేదు. నీమనసు మరలిస్తే చాలు. నీవు చేసే సర్వసాధనలు నీ నిమిత్తమే చేసుకుంటున్నావు గాని దైవముకోసము కాదు. ఈ తత్వాన్ని మనము గుర్తించాలి. భజన చేస్తున్నాము. నీకు నీవు ఆనందిస్తున్నావు. నీ భజన చేత దైవము ఆనందించటం లేదు. కనుక నీవు యెన్ని పూజలు చేసినప్పటికిని నీ నిమిత్తమై నీవు చేసుకుంటున్నావు. ఏదీ చేయనక్కరలేదు. కారణమేమిటి? నీకంటే దైవము ప్రత్యేకముగా వుండినప్పుడు అది నీవు చేసేటువంటిది, నీవు యిచ్చేటువంటిది, తాను అందుకొనేటువంటిది ద్వైతముతో కూడివుంటున్నాయి. కనుకనే వేదము, వేదాంతము, వేదజ్ఞుడు నేనేను అన్నాడు. కనుకనే వాక్కులతో చేసేటువంటిదంతా ఋగ్వేదము, మనస్సులో వుండినటువంటిదంతా యజుర్వేదము. ప్రాణముతో కూడినటువంటిదంతా సామవేదము. కనుక ఋగ్వేద, యజుర్వేద, సామవేదముల యొక్క తత్వమే వాక్కు, మనసు, ప్రాణము. సర్వమును వేదమయమే. వేదస్వరూపుడు పరమాత్ముడు. అనేక వేదములతో కూడినటువంటిది. అనంతో వై వేదః. అనగా ఒక్కొక్క వ్యక్తి కూడను ఒక్క వేదస్వరూపుడే. అతనియందున్నటువంటి వాక్ తేజస్సును మనము అభివృద్ధి పరచుకోవాలి. మనము జీవిత నిమిత్తమై మనము బ్రతకటానికి ప్రయత్నించాలి కాని, మన ఆదర్శములను అందించే నిమిత్తమై మనము బ్రతకవలసిందే కానీ, ఆశలకోసము బ్రతుకరాదు. Eat to live, live not for eating కనుకనే మన జీవితము తినటానికి వచ్చినట్లుగా వుండకూడదు. జీవించటానికి తినాలి మనము. ఈ సత్యాన్ని మనము చక్కగా గుర్తించాలి. మన జీవితము ఆదర్శవంతమైన జీవితముగా రూపొందాలి. ఆదర్శమునకు అనేక కష్టములు సంభవిస్తాయి. వాటినన్నింటిని యెదుర్కొని మనము ఆదర్శాన్ని అందిస్తూరావాలి. ఆదర్శ జీవితమే నిజమైన జీవితము. ఆశలతో జీవించే జీవితము జీవితమే

222068706

కోరదు. మనము అన్నివిధములైనటువంటి త్యాగములు చేసినట్లుగా భావిస్తున్నాము. నిజముగా యే మానవుడు కూడను సర్వసంగపరిత్యాగిగా యీ జగత్తులో కానరావటం లేదు. ఇది కేవలము తమతృప్తి నిమిత్తము తాము చెప్పుకోటమే. ఒక్క ద్వైవార్పితమైన భావమే సర్వసంగపరిత్యాగము. ఎక్కడ వుంది ద్వైవార్పితము. ఈ ద్వైవార్పితమే వుంటుంటే యీ జగత్తు యీవిధమైన దుఃఖములతో, అశాంతితో వుండేటువంటిది కాదు.

సత్యమార్గాన్ని మనము అవలంబించాలి. సత్యమంటే యేమిటి? చూచినది చూచినట్లు, చెప్పింది చెప్పినట్లు, తలచినది తలచినట్లు చెప్పటము సత్యమనుకుంటున్నాము. ఇది సత్యము కాదు. ఏకాలమందు కూడను మార్పు చెందనటువంటిది సత్యము. ఈ సత్యవ్రతము కూడను చాలా నియమముతో కూడినది. ఈ సత్యములో అనేకవిధములైన దుఃఖములు కూడను సంప్రాప్తమౌతాయి. లౌకికమైన సత్యము జీవితానికి ప్రమాదము. కానీ యీ సత్యము ప్రమాదమని విసర్జించరాదు. సమయసందర్భములను పురస్కరించుకొని యీ సత్యమును ప్రవేశపెట్టాలి. 'సత్యం బ్రూయాత్ ప్రియం బ్రూయాత్ న బ్రూయాత్ సత్యమప్రియమ్'. సత్యము ప్రియముగా వుంటుండాలి. సత్యము హితముగా వుంటుండాలి. సత్యము చాలా యింపుగా వుంటుండాలి. ఉద్రేకముగా వుండకూడదు. అప్రియమైనటువంటి సత్యాన్ని కూడను చెప్పకూడదు. అతనికి ప్రియమవుతుందని అసత్యమును ఆడకూడదు. దీనికి అనేకవిధములైన పద్ధతులుంటున్నాయి. కొన్నివిధములైన నియమములు కూడా వుంటున్నాయి. కనుక యిలాంటి నియమములను మనము పాటిస్తూ సత్యాన్ని దృష్టియందుంచుకొని, సత్యము దైవముగా భావించి మన కర్తవ్యము నిర్వర్తించాలి.

విద్యార్థులారా! యీనాడు మనము యేదో ఒకవిధమైన ఉద్యోగాల నిమిత్తమై యీ చదువులు చదువుకోటానికి ప్రయత్నిస్తున్నాము. ఇది దురదృష్టము. ఏనాడు యే సబ్జెక్టులో ప్రవేశిస్తున్నామో దానికి పూర్వమే మన ఆశలు ప్రారంభమవుతున్నాయి. ఈ subject తీసుకుంటే భవిష్యత్తులో యే ఉద్యోగము చేయవచ్చును, ఏ డిగ్రీ తీసుకుంటే యేవిధమైన పదవి పొందవచ్చు. ఇలాంటి plan లోపలనే మనము మొట్టమొదట విద్యలో ప్రవేశిస్తున్నాము. ఈ విద్య అనేది జీవితనిమిత్తమేగాని, జీవించే నిమిత్తము కాదనే సత్యాన్ని మీరు గుర్తించాలి. కనుక యీ ఉద్యోగమునకు, యీ విద్యకు వుండిన సన్నిహితసంబంధబాంధవ్యమును మొట్టమొదట త్రెంచివెయ్యాలి. ఈ విద్యావిధానమనేది కేవలము చైతన్యము కాని నైపుణ్యము కాని లేని రీతిగా జరుగుతూ వస్తుండది. మన విద్యావిధానమునందు నైపుణ్యము వుండాలి. మన విద్యావిధానములో చైతన్యము రావాలి. సమాజములో పవిత్రమైన వాతావరణము అభివృద్ధిచేయించాలి. అవినీతి, అజ్ఞానము, అశాంతి అనే వాటిని మనము దూరముగావించాలి. నీవు కర్మయోగిగా రూపొందాలి. నీ ప్రతి యొక్క శక్తిని కూడను యీ సమాజములో అర్పితముగావించాలి. కేవలము శరీరశక్తి మాత్రమే కాక, మానసికశక్తి మాత్రమే కాక, విద్యాశక్తిని కూడను యీ సమాజములో ప్రవేశపెట్టి తద్వారా విశాలమైన హృదయముగా మనము రూపొందింప చేయాలి.

విద్యార్థులారా! ధననిమిత్తమై మనము పాటుపడకూడదు. గుణనిమిత్తమై మనము పాటుపడాలి. గుణమున్నచోట ధనముంది. భోగములో రోగముంది. త్యాగములో యోగముంది.

222068707

కనుక మనము త్యాగముతో జీవితాన్ని ప్రారంభించాలి. ఇలాంటి పవిత్రమైన సూక్తులను మనము హృదయమునందు ప్రతిష్ఠింప చేసుకున్నప్పుడే మన జీవితము ఆదర్శవంతమైన జీవితముగా రూపొందుతుంది. మన యొక్క ఆత్మజ్యోతిని నిరంతరము ఉన్నత స్థాయికి, పవిత్రమైన ఊర్ధ్వగతికి మనము ప్రయాణము చెయ్యాలి. ఈ విధమైన మార్గములో మనము ప్రవేశపెట్టినప్పుడే మనయొక్క ఆత్మజ్యోతి నిజమైన పరంజ్యోతిగా మారుతుంది. మన హృదయమనే ఆత్మజ్యోతిని వెలిగించాలి. అందువలననే ఒకానొక సమయములో పల కృష్ణవియోగ దుఃఖములో పరితపిస్తున్నటువంటి గోపికల దగ్గరకు ఉద్ధవుడు వచ్చాడు. ఆ సమయమునందు యీ గోపికలకు ఉద్ధవుడు యే వార్త వినిపించటానికి వీలవుతుంది. ఉద్ధవా! నీవు తెచ్చినటువంటి వార్తవల్ల మాకే మాత్రమూ తృప్తి లేదు. మొట్టమొదటు కృష్ణుని తీసుకురా. లేక కృష్ణునికి మా సందేశాన్నైనా అందించు.

చెదిరిపోయిన నాదు జీవిత సుమమాల

చెల్వార కూర్చి ధరియించమనవె

మబ్బుగ్రమ్మిన నాదు మానస వీథిలో

కృష్ణభానుని తేజము నిలుపమనుము

ఎండు బారిన నాదు జీవిత వృక్షమునకు

చిగురుపెట్టగ వేగ చేయమనవె.

నా హృదయమనే వీథిలో పల చీకటి క్రమ్మినుంది. అజ్ఞానమనే చీకటి ప్రవేశించింది. ఈ అజ్ఞానము పరిహారము కావాలంటే తనయొక్క నామజ్యోతిని వెలిగించమని చెప్పు. నా జీవితమనే వృక్షము యెండబారి మొద్దుబారిపోయింది. చల్లని ఛాయలేదు. కనుక త్వరలో దానికి చిగురు పెట్టేట్టు చేయమను. మా జీవిత సుమమాల అనేకవిధములైన అల్లకల్లోలమైనటువంటి రీతిగా మా యొక్క భావములనే పుష్పములు చెదరిపోయినాయి. తానే వచ్చి యీ పుష్పములు యే విధమైన అలంకారములో కూర్చాలో వచ్చి కూర్చుకొమ్మను. గోపికల భావము యింతటి పవిత్రమైనది. గోపికలు స్వార్థమును యే మాత్రము ఆశించెడివారు కాదు. ఏమి చేసినప్పటికి నీ అన్నీ కృష్ణార్పితమే. కృష్ణభావముతోనే వారు జీవితము అంకితము గావించుకొన్నారు. గోపికలు, కృష్ణుడు అవినాభావ స్వరూపులు. అలాంటి యేకత్వాన్ని పొందినవారు కనుకనే తమ యొక్క జీవితాన్ని కూడను లెక్క చేయక యిష్టము వచ్చినట్లు భగవంతునిలో చేరిపోయారు. ఏ అర్ధరాత్రిలో పలనో వేణుగానము వినిపించిందంటే యిది రాత్రా పగలా, యెవరున్నారు నా చుట్టూ అనే విచారణ లేకుండా తామ యిల్లు వదలి పరుగెత్తి పోయేటువంటి వారు. అలాంటి ఆర్తులై ప్రార్థిస్తూ వచ్చారు. గోపికలు కృష్ణా మేము నీ వారము కానీ, నీవు మా వాడవు కావు. కనుక మేము మీ వారమనేటువంటి దానిలో పల surrender. యాదవులందరు కూడను కృష్ణా నీవు నా వాడవు నీవు మా వాడవని చెప్తాతే అహంకారము పెరుగుతుంది. అహంకారమే అధఃపతనము చేస్తుంది. కనుక యీ యాదవకులములో అహంకారమనే ముసలము పుట్టి యాదవులను నాశనము చేసింది. గోపికల లోపల ప్రేమ తత్త్వము పెరిగి పోవటుంచేతనే గోపికలు కృష్ణుడు ఒకటైపోయారు. ఇలాంటి తత్త్వము

222068708

సుబోధించేటువంటిదే యీగోపికల ఉద్ధవసంవాదము. దీనినే భ్రమరగీతలనికూడ చెప్పారు. బ్రహ్మవిత్ బ్రహ్మైవ భవతి. ఏది మనము చింతిస్తూవుంటామో దానిస్వరూపాన్ని మనము పొందుతాము.

కనుక ఆత్మజ్యోతిని వెలిగించుకోటానికి యీనాడు ప్రత్యేకమైన చిహ్నముగా ఒక జ్యోతిని వెలిగించాము. జ్యోతియొక్క విషయాన్ని చక్కగా అర్థము చేసుకోటంలేదు మీరు. ఈనాడు మీ హృదయజ్యోతిని మీరు వెల్గించుకున్నట్లుగా భావించాలి. మీలో వుండిన దుష్టభావములు, దుష్టచర్యలు, రాగద్వేషాలు యీనాటి నుండి కొంతవరకు దూరముగావించుకోటానికి ప్రయత్నించాలి. అవి మీ హృదయములో వుండినంత వరకు కూడను మీరు మానవ స్వరూపులే కాదు. కేవలము ఆకారము మానవాకారమే కాని దానవతత్వము. కనుక యిలాంటి దానవత్వాన్ని, పశుత్వాన్ని మనము దూరము కావించుకోటానికి ప్రయత్నించి మానవత్వంగా మనము రూపొందాలి.

మన విద్యాసంస్థ కేవలము ఒక విద్యను మాత్రమే అభ్యసించటానికి కాదు. ఆధ్యాత్మిక విద్య కూడను విద్యగా వుంటుండాలి. అందువలననే గీతయందు ఆధ్యాత్మిక విద్యా విద్యానాం అన్నారు. మనము చదివినటువంటి సర్వవిద్యలు కూడను కొన్ని నదులవంటివి. కానీ ఆధ్యాత్మిక విద్య సముద్రము వంటిది. నదీనాం సాగరోగతిః. ఈ సర్వనదులు కూడను సముద్రములో చేరిపోతాయి. కనుక మనము చదివే సర్వవిద్యలు ఆధ్యాత్మిక విద్యలో దీనిని అంకితము గావించాలి.

విద్యార్థులారా! మొట్టమొదట మనము వాక్తత్వాన్ని అదుపులో పెట్టుకోవాలి. అధికముగా మాట్లాడటం మంచిది కాదు. ఈ అధిక మాటల చేతయే పైపోతుండాది, మన మెమరీ పవర్ తగ్గిపోతున్నది. ఎనర్జీ వేస్టు అవుతుంది. ఇంతే కాకుండా కొన్ని విధములైన బలహీనతలు యేర్పడుతున్నాయి. అతి త్వరలో వృద్ధాప్యము ప్రాప్తిస్తుంది. కనుక మాటలు యెంత అదుపులో పెట్టుకుంటారో అంత శక్తి సామర్థ్యములు మనము సాధించినవారము అవుతాము. ఒక రేడియో వుంటున్నాది. ఆ రేడియో ఒక గంటసేపు మనము వేసుకొని దాని గలటి అంతా మనము వినేటప్పటికి యీగంట లోపల యెన్నియూనిట్లు కరెంటు వేస్టు అయిపోయి వుంటుంది. అదేవిధముగనే మన దేహము ఒక రేడియో. మన మాటలు ఒక గలటి. ఈ గలటి లో అనేక న్యూసెన్సు అంతా వస్తుంటాయి. మన లోపల వున్నటువంటి ఎనర్జీ అంతను వేస్టు అయిపోతుంది. మన మాటలలో, మన చూపులలో, తలపులలో మన శ్రవణములో అన్ని యింద్రియముల ద్వారా మన ఎనర్జీ వేస్టు అవుతున్నాది. కనుక మానవుడు పెరుగుతూ పెరుగుతూ కూడను బలవంతుడు కావటంలేదు. బలహీనుడవుతున్నాడు. కారణం యేమిటి. దేహము పెరుగుతున్నది కానీ ఆయుఃప్రమాణము తరుగుతున్నాది. కనుకనే మన పూర్వీకులంతా మౌనము అనే వ్రతమును పాటించేటువంటి వారు. తద్వారా వారియొక్క జ్ఞాపకశక్తి గాని మేధాశక్తి గాని పెంచుకొనేటువంటి వారు. ఆ మేధాశక్తి ద్వారా నిత్యానిత్యవిషయ పరిశీలనాశక్తిని పెంచుకొనేవారు. ఈనాటి పిల్లలకు రాత్రి చదివిన పుస్తకములో వున్న విషయము తెల్లవారేటప్పటికి మరచిపోతున్నారు. కారణం మనయొక్క ఎనర్జీని యీ మాటల చేతను, శ్రవణము చేతను మనము దుర్వినియోగము చేస్తున్నాము. తద్వారా మనము దైవత్వాన్ని చేరలేకపోతున్నాము. కనుకనే మన చూ

222068709

పులుగానీ, మన వినికిడిగాని, మన మాటలుగాని, మన చేతలుగాని సరియైన పనులలోపల, సరియైన విషయము లోపల ప్రవేశపెట్టాలి. దానివలనే నేను అప్పుడప్పుడు చెబుతూవుంటాను See no evil. Hear no evil Talk no evil. Do no evil. Think no evil. See what is good. Hear what is good. Talk what is good. Do what is good. Think what is good. This is the way to GOD. ఈ విధమైనరీతిగా మనము చేసినప్పుడే యీ మార్గము Royal Road గా మనకు రూపొందుతుంది. కానీ యీనాడు మనము narrow Road లో ప్రయాణమైపోతున్నాము. ఈ నాటి మానవుడు Short cut ను ముందు చూచుకుంటాడు. ఈ Short cut లో చాలా ప్రమాదాలు వుంటాయి. అనేక విధములైన బాధలను గురికావలసివస్తుంది. కొంచెము దూరమైనా మంచిదే Royal Road చాలా యిదిగా వుంటుంది. కొన్ని కొన్ని విషయములందు యీ ఆధ్యాత్మిక మార్గములో కూడను Royal Road గా వుంటుంటాదిట. యమమార్గము, నరకానికి చాలా విశాలమైన రోడ్లుట. స్వర్గానికి పోయే రోడ్డు చాలా చిన్నదట. దీని యొక్క అంతరార్థమేమిటి? స్వర్గానికి పోయేవారు ఒకరో యిద్దరో కాబట్టి యేదో చిన్న రోడ్డులో నడచుకొని పోతుంటారు. నరకానికి పోయేటువంటి వారు లక్షలు లక్షలు. ఇంతమంది నడచటానికి వెడల్పుగా వుండాలి రోడ్డు.

కనుక ఉత్తమమైనటువంటి thoughts మనము పెంచుకోవాలి. కానీ యీనాడు low thoughts and higher study ప్రయోజనమేమిటి? మనము చేయవలసినదంతా కూడను higher thoughts general study. యీ విధమైన దానిలో వుంటేనే అదే మనకు Steady గా మారుతుంది. Study for Steady. స్థిరత్వమైన మనసును మనము అభివృద్ధిపరచుకోవాలి. కానీ యీనాడు study యెట్లావుందంటే యిప్పుడు కూడను bumps jumps. మనము చదివినదానినే రాయటానికి భయపడిపోతున్నాము. వ్రాసినటువంటి దానినే సందేహిస్తూ వస్తున్నాము. అనగా తనయొక్క దానిలో విశ్వాసమే లేకపోతున్నది. కనుకనే మనస్యేకం, వచస్యేకం, కర్మణ్యేకం మహాత్మనాం అన్నారు. The Proper Study of mankind is man Thoughts, words, actions ఒక్కటి కావాలి. దీనినే వేదాంత పరిభాషయందు త్రికరణశుద్ధి అన్నారు. త్రికరణశుద్ధిగావించుకున్నప్పుడే చిత్తశుద్ధి యేర్పడుతుంది. చిత్తశుద్ధి కలిగినప్పుడే జ్ఞానశుద్ధి లభిస్తుంది కనుక జ్ఞానమనగా కేవలము గ్రంథజ్ఞానము కాదు. ఆత్మజ్ఞానము. బ్రహ్మజ్ఞానము. అలాంటి జ్ఞానము తరిగేటువంటిదికాదు. ఏ పదార్థమైనా కూడను ఖర్చుకావచ్చుగాని జ్ఞానము ఖర్చుకాదు. పదిమందికి అన్నము పెడితే యీ రాశి కరగిపోవచ్చు. పదిమందికి మనము ధనము యిస్తే మన బ్యాంకులో ధనము తరిగిపోవచ్చును. కాని జ్ఞానము యిచ్చేకొలది పెరుగుతుందే కానీ తరగదు. కనుక పెరిగి తరగనటువంటి జ్ఞానాన్ని మనము అభివృద్ధిగావించుకోవాలి. డిగ్రీల నిమిత్తమై మనము ప్రాకులాడరాదు. ఏ విధముగా వుంటుండాలి విద్య. నల్లటి మేఘముల మధ్యలో మెరుపువలె రావాలి.

మేఘములు మింటపై చేరి పెడలుచుండ
వాటి దాపున విద్యుత్తు వరలునట్లు
విద్యవెనుకను జ్ఞానంబు వెలయవలయు

ఈ జ్ఞానము విద్యవెనుక ఒకవిధమైన విద్యుత్ శక్తివలె వుంటున్నది. అదియే నలతోయదమధ్యస్థా విద్యుత్

రేపేనభాస్కర అన్నారు. మనలో సుషుమ్నానాడి అని ఒకటున్నది. ఈ సుషుమ్నానాడి మన spinal column లోపల 33వరింగు mind మధ్యన వుంటున్నది. ఈ నాడు మన జ్ఞాపకశక్తి తరిగిపోటానికి కారణం యేమిటి మనము ప్రవర్తన లోపల సరియైన అర్థాన్ని గుర్తించటం లేదు. మనము కూర్చుంటున్నాము. కూర్చుంటున్నప్పుడు యే విధముగా కూర్చుంటున్నాము. ఒక తొంభై యేండ్ల ముసలివారి వలె కూర్చుంటున్నాము. కూర్చుంటే యిట్లా కూర్చునేది కాదు. చక్కగా కూర్చోవాలి. తలపైన సూటుం కొట్టిన మైత్రే చక్కగా క్రిందకు దిగాలి. ఒక కర్రకు తాడు చుట్టినట్టుగా వుంటున్నాది మన దేహము. కనుకనే మనము కూర్చునే విధానము లోపల సుషుమ్నానాడి బాలా దెబ్బతింటున్నాది. ఈ సుషుమ్నానాడి దెబ్బతినటం వలననే జ్ఞాపకశక్తి పోతున్నాది. ఈ జ్ఞాపకశక్తి పోవటానికి కారణము మనయొక్క నిత్యజీవితములో యీవిధమైన ప్రవర్తనతే.

దీనికే ఒక విధమైన discipline అవసరమన్నారు. ఈ discipline లోపల కూడను బాలా strictగా వుంటుండాలి. ఈ strict లేకపోతే యీ జీవితము లోపల మనము చేసే ప్రతి పనియందు కూడను దోషములు యేర్పడుతూ వుంటాయి. కనుక పిల్లలైన వారు బాలా చక్కగా కూర్చోవాలి. అప్పుడే మనము చదివిన చదువుకు తగిన ఫలితాన్ని మనము సాధించవచ్చు. మాటలు తగ్గించుకోవాలి. మనము అనవసరమైనదాంట్లో జోక్యము చేసుకోరాదు. ఒక రూమ్‌నుంచి మరొక రూమ్‌కు యీ Bus మాదిరి సంచారము చేయరాదు. మనము ఒక మానవుని వలె జీవించాలి. తన పనిని తాను చూచుకోవాలి. తెల్లవారి లేచినది మొదలుకొని నేను యెందుకోసము యీ ప్రశాంతినిలయము వచ్చాను, యెందుకోసం యీ college లో చేరాను, ఆ చేరినటువంటి లక్ష్యాన్ని నేను సాధిస్తున్నానా, వచ్చిన పని చేస్తున్నానా అనవసరమైనదాంట్లో నేను ప్రవేశిస్తున్నానా అని తనకు తానే పరిశీలించుకోవాలి పరీక్షించుకోవాలి. వచ్చేది ఒకపని నిమిత్తము చేసేది మరొకపని. కనుకనే మనము ఆశించినటువంటి ఆశయమును అందుకోలేక పోతున్నాము. చదువు నిమిత్తమై వచ్చాము. చదవండి. ఈ చదువు వల్ల తల్లితండ్రులకు తృప్తి. మన Institute కు మంచి కీర్తి. నీయొక్క భవిష్యత్తుకు బాలా ఉత్తమమైన ఆదర్శవంతంగా వుంటుంది. దాని తోబాటు యిలాంటి ఆధ్యాత్మిక భావాలు చేర్చుకొని కూర్చుకున్నప్పుడు మన జీవితము దివ్యజ్యోతిగా వెలుగుతుంది.

విద్యార్థులారా! మొట్టమొదట మన తల్లితండ్రులకు కృతజ్ఞతను నిరూపించాలి. తల్లితండ్రులను అలక్ష్యము చేయరాదు. కారణమేమనగా నీ blood, నీ food, నీ head నీ parents gift. కనుక నీవు దానిని సార్థకము గావించుకోటానికి కృతజ్ఞతగా నీవు వారి ఆజ్ఞను శిరసావహించాలి. అందువలననే వేదము లో మాతృదేవోభవ, పితృదేవోభవ మొట్టమొదట తల్లిని తండ్రిని ప్రధానముగా తీసుకున్నారు. తల్లితండ్రులు పంపించే ధనమును మనము దుర్వినియోగము చేయరాదు. మన బ్లడ్, దుడ్డు సమానముగా circulation కావాలి. ఈ blood సరిగా circulation కాకపోతే అక్కడ ఒక boil యేర్పడుతుంది. మనము ధనాన్ని దుర్వినియోగము చేస్తే అక్కడ కూడను అశాంతి యేర్పడుతుంది. కనుక misuse of money is evil అన్నారు. మనము ధనము ఏ విధముగా కూడను దుర్వినియోగము చేయరాదు. తల్లితండ్రుల

యిన్నియో కష్టములను, నష్టములకు, దుఃఖములను గురిచేసి మిమ్మల్ని చదివించటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో మీ అదృష్టవశాత్తు మన Institute లో ఒక్క నయాపైసా ఫీజు లేదు. మీ food కి తప్ప మీరు యేవిధమైన దీనికి దుర్వినియోగము చేయటానికి వలులేదు. ఇలాంటి అవకాశము మీకు ప్రాప్తించినప్పుడు దీనిని సద్వినియోగము చేసుకోవాలి. ఇలాంటి సద్వినియోగము గావించుకున్నప్పుడే మనము కాలమును కర్మను, కర్తవ్యాన్ని నిర్వర్తించినటువంటివారమౌతాము. కొంతకాలానికి అతీతమైనటువంటి స్థితిని మనము పొందాలి. కాలము మనలను మ్రింగి వేస్తున్నది. కాని అది మానవత్వము కాదు. కాలాన్ని మనము మింగాలి. అలాంటి శక్తిని మనము సాధించాలి. అప్పుడే మానవత్వము దైవత్వముగా రూపొందుతుంది. జీవుడు జనార్దనుడుగా మారిపోతాడు. అదే నిజమైన ఆత్మోన్నతత్వము. ఇలాంటి సత్యాన్ని గుర్తించి వర్తించటము అత్యవసరమని నేను ఆశిస్తూ నా ప్రసంగమును విరమిస్తున్నాను.

విద్యార్థులారా! ముఖ్యముగా నిత్యజీవితములో మీరు నేర్చుకోవలసినవి యెన్నియో వున్నవి యిక్కడ. Discipline అనేది విద్యలో చాలా ప్రధానమైన స్థానము. దేహమునకు నేత్రము యెంత ప్రధానమో, మన నిత్యజీవితము లోపల మన ప్రవర్తనకు discipline అంత ఆధారము. తెలుగులో చెబుతారు 'పశువుకు కాక దెబ్బ, మనిషికి కాక మాట' అని. మనిషి మాటతోనే తనయొక్క దీనిని మార్చుకోవాలి. దెబ్బలు కొట్టించుకొనేంతవరకు మనము పోరాదు. దెబ్బలు కొట్టించుకొనేది పశువు. అందులో మీరు విద్యార్థులు. మీరు పెరిగి పెద్దవారైనవారు. ఇది చాలా పవిత్రమైన వయసు. ఏ రూములో యెవరు యెట్లా చేస్తున్నారో అనే దీనిలో యింకొకరు నిన్ను watch చేయక్కరలేదు. ఒక్కొక రూములో ఒక్కొక్క monitor అనేటువంటివాడు వుండనక్కరలేదు. మనము అనేకరకములుగా ప్రవర్తిస్తున్నప్పుడు కదా monitor వుండాలి. కనుక యెవ్వరం చెప్పక పూర్వమే మనకు మనమే యెవరికి వారే monitor కావాలి. ఒకరిచేత చెప్పించుకోకుండా మన ప్రవర్తనను అభివృద్ధిపరచుకోవాలి. Dining Hall లో గాని, Reading room లో గాని bed room లో గాని, నివసతి గృహములో గాని, bath room లో గాని, యెక్కడైనా గాని మన discipline మన shadow మాదిరి మన వెంట రావాలి. మన shadow మనము యెక్కడకు పోతే అక్కడకు వస్తుంది కదా. discipline అనేది విద్యార్థికి పెద్ద shadow. ప్రధానమైన shadow. ఈ discipline తో సక్రమమైన మార్గాన్ని కొంత అనుభవించటం లేదు. ప్రతి దానికి warden చూచుకోనక్కరలేదు. లేక రూమ్‌లో వుండే monitor చూచుకోనక్కరలేదు. మీకు మీరే monitor గా వుండాలి. ఎవరికి వారే తమ discipline నేర్చుకోటానికి ప్రయత్నించాలి. ఇంతే కాకుండా Hostel లో పలు ప్రత్యేకమైన విద్య ఒకటి వుండాలి. అదియే commonsense, general knowledge. Commonsense అంటే యేమిటి? వీధి ఒకచోట చురుకుగా వుంటుండి, అన్నిటియందు అతి తెలిసినట్లుగా చాలా తెలివితేటలున్నట్లుగా మాట్లాడటం commonsense కాదు. తనలో వుండిన దోషములు తాను గుర్తించి, వాటిని నిర్మూలము గావించి అందులో తాను పవిత్రమైన భావములు అభివృద్ధిపరచుకోవాలి. ఒకరిచేత వేలుపెట్టి చూపించుకోకుండా బ్రతకాలి. కనుక నేను ప్రతినిత్యము కూడను తెల్లవారి లేచినది మొదలు దేవతలారా ఉండి రాక్షసులారా పొండి అనే భావము చేసుకోవాలి మనము. రాక్షసులారా మీరు పొండి. ఎవరు మన

రాక్షసులు. మన దుష్టగుణాములు మనరాక్షసులం. పవిత్రమైన సద్భావముతో దేవతలు. సర్వదేవతలను స్వాగతము చేసి, దుష్టగుణాములైన రాక్షసులకు send off చెయ్యాలి. అలాంటి దానిని నిత్యము ప్రయత్నపూర్వకము గా సాధించాలి. అనేక మంది విద్యార్థులు చాలా తెలివితేటలు కలిగినవారుగా వుంటారు. చాలా మేధాశక్తి కూడా వుంటుంది. కాని General Knowledge వుండదు. ఏ సమయములో యెప్పుడు యెక్కడ యే విధముగా ప్రవర్తించాలో వారికి తెలియదు. కనుక సమయస్ఫూర్తిగా ప్రవర్తించే యీ Knowledge ని మనము పెంచుకోవాలి. పెద్దలకు వినయమును అందించాలి. సమాజములో సరియైన ఆదర్శమును నిరూపించాలి. అధిక భాషలేకుండా చూచుకోవాలి. మనుయెన్నో పర్యాయములు చెప్పాను. నాలుక నాల్గు విధములైన పాపములు చేస్తుందని. ఒకటి అసత్యమాడటం, రెండవది చాడీలు చెప్పటం. మూడవది పరులను దూషించటం నాల్గవది అతి భాష మాట్లాడటం. కనుకనే వేదము నందు కూడను మూడువిధములైన దోషములు నిరూపించింది. పక్షులలో కాకి చాలా పాపిష్టి అన్నారు. మృగములలో గాడిద అన్నారు. మనుషులలో యెవరు నీచుడనగా కృతజ్ఞత లేనటువంటివాడు. పరులను దూషించేవాడు నీచుడన్నారు. కనుక మనము పరులను దూషించరాదు. ఎవరిని మనము పరిహసించరాదు. కృతజ్ఞతనుమనము నిరూపించాలి. సూర్యునికి మూడు పేర్లు వుంటున్నాయి. హిమఘ్నాయనమః, తమోఘ్నాయనమః. కృతఘ్నఘ్నాయనమః. అనగా యేమిటి తమస్సును దూరము చేసేటువంటివాడు సూర్యుడు. అంధకారమును, అజ్ఞానమును దూరము గావించేటువంటి వాడు. హిమఘ్నాయనమః కరడు కట్టుకున్నటువంటి హిమాన్ని కూడను సూర్యుడు కరగించి ప్రవహింపచేస్తాడు. కృతఘ్నఘ్నాయనమః, చేసినమేలు మరచేటువంటివాడు, మరచిపోటమే కాకుండా కృతఘ్నుడుగా విరుద్ధముగా మారేటువంటి వాడు అలాంటి వారి యొక్క దృష్టిని దూరము చేస్తాడుట సూర్యుడు. ఎందుకంటే ఆ యొక్క రూపములో ఆకన్ను స్వరూపము వస్తుందాది. చంద్రమా మనసో జాతః చక్షో సూర్యో అజాయత. మనకంటిలో సూర్యుని యొక్క ప్రతిబింబము వుంటుండాది. ఈ కృతఘ్నుని చూచి యిలాంటి వాని నేత్రములో నా నేనుండటం, చీ! నేనుండను అని, అకృతఘ్నుని దూరం చేసుకొని పోతుందిట దృష్టి. కనుక మనం కృతజ్ఞునిగా వుండాలి. కృతఘ్నులుగా మనం తయారు కాకూడదు. చేసిన మేలు మరువకూడదు. పొందిన ఆనందాన్ని మనము విస్మరించకూడదు. అదే నిజమైన మానవత్వము. ఈ మానవత్వాన్ని మనము పెంచుకోటానికి మన Hostel లోపల సరియైన క్రమశిక్షణను మనం పాటించాలి. ఈ మిత భావము, తృప్తి దీనిని మనము ప్రయత్నపూర్వకముగా సాధిస్తే యిదే నిజమైన యోగతత్వము. ఈ యోగతత్వమే మనకు సర్వవిధములైన భోగాల్ని అందిస్తుంది.

విద్యార్థులారా! అసలు యీ పదహారు నెలలనుంచి యీ Hostel కు నేను రానికారణమేమిటి? Discipline చెడిపోవటం వల్లనే. కనుక యీనాటి నుండైనా కనీసం discipline చక్కగా వుంటుండాలి. మీకు యే subject లోనైనా మార్కులు లేకపోయినప్పటికి ఫరవాలేదు. discipline లో మాత్రం Remarks లేకూడదు. మన Institute లోపల నిజమైన subject మొట్టమొదటి subject DISCIPLINE. దానిలో కాకపోతే యింకే subject లోనైనా 'O' grade తెచ్చుకో యింకాపై

గ్రేడు తెచ్చుకో అది నాకు సంతోషము లేదు. Discipline లో మనం సరైన grade సాధించినప్పుడే మనయొక్క జీవితమనేది ఆదర్శవంతమైన జీవితంగా రూపొందుతుంది. అందరూ ఒకరినొకరు ప్రేమించుకొని ఒకరికొకరు సహాయం చేసుకొని, ఈ సహాయం అని చెప్పారు కదా స్వామి అని, ఇష్టం వచ్చినట్లు మితిమీరిన సహాయం చేయకూడదు. ఎంత అవసరమో, ఎప్పుడు ఏ విధమైన అవసరమో అంత అవసరాన్ని మనము పాటించాలి.

శ్రీసత్యసాయి హాస్టల్.
సాయంత్రము.